ఇనుగుర్తి: రహదారిపై బైఠాయించి ధర్నా చేస్తున్న రైతులు, బీఆర్ఎస్ నాయకులు

కేసముద్రం: రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గూడూరు: రైతు భరోసా ఇవ్వాలని రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొత్తగూడ: ప్రధాన రోడ్డుపై రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

గంగారం: రైతు భరోసా అమలు చేయాలని ప్రధాన కూడలి సెంటర్‌లో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నేతలు

'రైతు భరోసా' ఇవ్వాల్సిందే

- ఎన్నికల హామీలను కాంగ్రెస్ అమలు చేయాలి
- ప్రజలకు మేలు చేసే పథకాలను ప్రభుత్వం తీసుకురావాలి
- మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకోలు, దిష్టిబొమ్మల దహనం
- పాల్గొన్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు, మాజీ ఎంపీ కవిత, ఎమ్మెల్యేలు, రైతులు, పార్టీ నాయకులు

రాష్ట్రంలోని రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వకుండా ఎగ్గొట్టాలని చూస్తున్న నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత పిలుపు మేరకు ఆదివారం జిల్లాలోని రైతులు, పార్టీ నాయకులు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. మండల కేంద్రాల్లో ధర్నాలు, రాస్తారోకోలు చేశారు. ఎమ్మెల్సీ రవీందర్‌రావు, మాజీ ఎంపీ కవిత, మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు, రైతులు పాల్గొన్నారు. రైతు భరోసా ఇవ్వాల్సిందేనని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు మేలు చేసే పథకాలు తీసుకురావాలని కోరారు.


నెల్లికుదురు: ధర్నా కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, పాల్గొన్న బీఆర్ఎస్ నేతలు

హామీలను విస్మరించిన కాంగ్రెస్

డోర్నకల్: కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వాల్సిందేనని మాజీ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని ముత్యాలమ్మ సెంటర్‌లో నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రైతులకు ఖరీఫ్ సంబంధించిన పెట్టుబడి సాయం ఎకారానికి రూ.15వేలు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి పది నెలలైనా రైతులకు ఒక్క రుపాయి కూడా ఇవ్వలేదని ఆరోపించారు. ఎన్నికల్లో రైతు రుణ మాఫీ రూ.2లక్షలు చేస్తామని చెప్పి 45 శాతం మందికే ఇచ్చారని, నేటికీ ఆరు గ్యారెంటీల అమలు ఊసే లేదని విమర్శించారు. కేసీఆర్ రైతులకు ఉచిత కరెంట్, రైతుబంధు, కల్యాణలక్ష్మి, రెసిడెన్షియల్ పాఠశాలలు సైతం ఏర్పాటు చేసి నాణ్యమైన విద్య అందించారన్నారు. వరి, పెసలు, కందులు, మక్కలకు గిట్టుబాటు ధర కంటే రూ.500 ఎక్కువ పెట్టి కొనుగోలు చేశారని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి మహిళలకు అరడజను వాగ్దానాలు ఇచ్చారని, విద్యార్థులకు స్కూటీ ఇస్తామని మాయ మాటలు చెప్పి నేటికీ ఇక్క హామీ అమలు చేయలేదని పేర్కొన్నారు. వరదల వల్ల చెరువులు, కుంటలు, రోడ్లు తెగిపోయినా మరమ్మతులు చేయించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ధరంసోత్ బాలూ నాయక్, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కత్తెరశాల విద్యాసాగర్, పీఏసీఎస్ చైర్మన్ చేరెడ్డి భిక్షంరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ యలమద్ది మన్మదరావు, మాజీ వైస్ ఎంపీపీ తుమ్మ వెంకటరెడ్డి, కౌన్సిలర్లు శరత్‌బాబు, జనార్ధన్, హేమ చంద్రశేఖర్, అరుణ, సంధ్యారాణి, మాజీ సర్పంచ్‌లు పాండునాయక్, అంజయ్య, మోహన్, మాజీ ఎంపీటీసీ శంకర్‌కోటి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆలస్యం చేస్తే సహించేది లేదు

ఇనుగుర్తి: మండల కేంద్రంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్‌రెడ్డి మాట్లాడారు. మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వెంటనే రైతుభరోసా అందించాలని, లేకపోతే ధర్నాలు, రాస్తారోకోలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అమలుకు సాధ్యం కాని హామీలిచ్చి రైతులు, ప్రజలను మోసం చేసిందన్నారు. రుణమాఫీ సగం మంది రైతులకు కూడా కాలేదని, వెంటనే ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణ మాఫీ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ రైతులను కంటికి రెప్పలా కాపాడుకున్నారని, సమయానికి రైతుబంధు అందించి సాయం చేశారని గుర్తుచేశారు. పింగిళి శ్రీనివాస్, గండు నాగన్న, జాటోత్ హరిచంద్, మద్దెల సుధాకర్, గుండ్రపెల్లి దేవేందర్, జీ నరేశ్, మామిడి శోభన్, శంకర్‌నాయక్, రామన్ననాయక్, వీరునాయక్, సీ యాకూబ్ పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్

కేసముద్రం: కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసా ఇవ్వకుండా రైతులను మోసం చేస్తున్నదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నజీర్ అహ్మద్ అన్నారు. ఆదివారం మార్కెట్ సెంటర్‌లో ధర్నా చేసి మాట్లాడారు. కాంగ్రెస్ మాటలు నీటి మూటలుగా మిగిలాయని, సర్వేల పేరుతో కాలయాపన చేస్తూ రైతులను ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నదని ఆరోపించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నీలం దుర్గేశ్, జాటోత్ హరీశ్‌నాయక్, కొండ్రెడ్డి రవీందర్‌రెడ్డి, కముటం శ్రీనివాస్, మోడెం రవీందర్‌గౌడ్, గంధసిరి సోమన్న, సట్ల వెంకన్న, గుగులోత్ వీరునాయక్, శింగంశెట్టి ఏకాంతం, సంజీవ ఉన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట శాపం

గార్ల: కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిరసన తెలిపి అనంతరం ఆయన మాట్లాడారు. కేసీఆర్ రైతులకు రెండు విడతలుగా రైతుబంధు అందించారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి నానా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు రెడ్డిమల్ల ఉమేశ్, బండారి వెంకట్, యాకూబ్‌పాషా, శ్రీను, విజయ్, సంపత్ పాల్గొన్నారు.

రైతులు కాంగ్రెస్‌ను క్షమించరు

నెల్లికుదురు: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రైతులు క్షమించరని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ సెంటర్‌లో బీఆర్ఎస్ నాయకులు ధర్నా, రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి గద్దెనెక్కి ఇప్పుడు ప్రజలను మోసం చేసిందన్నారు. కేసీఆర్ పాలనలో సంబురంగా పంటలు సాగు చేసుకున్న రైతన్న ఇప్పుడు నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రైతు భరోసా అమలు చేయాలని, లేకుంటే రైతుల ఆగ్రహానికి కాంగ్రెస్ గురికాక తప్పదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మేకపోతు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, శ్రీరామగిరి సొసైటీ చైర్మన్ గుండా వెంకన్న, కాసం వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు అనిల్, జగ్గయ్య, నవీన్, రామచంద్రయ్య, అశ్విన్, రామచంద్రు, కే అనిల్, అశోక్, ఆదిరెడ్డి, మురళి, బాలాజీనాయక్, ప్రవీణ్‌రావు, అజయ్ పాల్గొన్నారు.

ఇనుగుర్తిలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న రైతులు, బీఆర్ఎస్ నేతలు

గూడూరులో..

గూడూరు: మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అంబేద్కర్ సెంటర్‌లో ఎన్‌హెచ్-365పై బైఠాయించి రాస్తారోకో చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, మాజీ వైస్ఎంపీపీ ఆరే వీరన్న, బోడ కిషన్‌నాయక్, జిల్లా నాయకుడు కర్రార్‌సింగ్, నర్సింహానాయక్, నాయకులు వెంకన్న, వేణుమాధవ్‌రెడ్డి, రహీం, రవి, మన్మోహన్‌రెడ్డి, వెంకన్న, ఎల్లయ్య, రమేశ్, బీ రమేశ్, కుమార్, నాగరాజు పాల్గొన్నారు.

కొత్తగూడలో

కొత్తగూడ: ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అమలు కాని హామీలిచ్చి ప్రజలు, రైతులను మోసం చేసిందన్నారు. మాజీ ఎంపీపీ దారం స్వామి, నాయకులు నెర్రూ, మోకాళ్ల సంతోషరాణి, వెంకటేశ్, స్వప్న, లింగన్న, తిరుపతిరావు, వీరన్న, రజితా రమేశ్, సమ్మయ్య, రవి, రామన్న, గట్టయ్య, శ్రీను, వెంకన్న పాల్గొన్నారు.

హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్

బయ్యారం: కాంగ్రెస్ సర్కారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రైతులను మోసం చేసిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాత గణేశ్ అన్నారు. మండల కేంద్రంలోని ఎన్‌హెచ్-930పీ జాతీయ రహదారిపై నిరసన తెలిపి మాట్లాడారు. రైతు భరోసా ఇవ్వలేమని సాక్షాత్తు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యలు చేయ్యడం సిగ్గుచేటన్నారు. రైతు భరోసాను ఎగ్గొట్టిన సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు అంగోత్ శ్రీకాంత్‌నాయక్, సొసైటీ వైస్‌చైర్మన్ గంగుల సత్యనారాయణ, సీనియర్ నాయకుడు ఏనుగులు ఐలయ్య, ఉపాధ్యక్షుడు బానోత్ మురళీకృష్ణ, యూత్ అధ్యక్షుడు బానోత్ లక్ష్మణ్‌నాయక్, సందీప్, వీరన్న పాల్గొన్నారు.

రైతు భరోసా అమలు చేయాలి

గంగారం: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈర్ప సూరయ్య అన్నారు. ఆదివారం మండల ప్రధాన కూడలి సెంటర్‌లో నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు ఇచ్చి ఒక్కటి కూడా సరిగ్గా అమలు చేయలేదన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకుడు ఈసం సమ్మయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకన్న, నాయకులు కిరణ్, జనగం రవి, కల్తి సంపత్, జెజ్జురి రాంబాబు, గుంట నర్సయ్య పాల్గొన్నారు.

బయ్యారం: జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గార్ల: ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మృతుల కుటుంబాలకు ఎంపీ పరామర్శ

పరామర్శిస్తున్న ఎంపీ బలరాంనాయక్

కేసముద్రం/కురవి, అక్టోబర్ 20: కోరుకొండపల్లిలో పిడుగు పడి మృతి చెందిన మౌనిక కుటుంబ సభ్యులను ఎంపీ పోరిక బలరాంనాయక్ ఆదివారం పరామర్శించారు. మౌనిక చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రభుత్వం తరపున ఆదుకుంటామన్నారు. అదేవిధంగా ఉప్పరపల్లికి చెందిన కోమటిరెడ్డి ముత్తిరెడ్డి ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను ప రామర్శించారు. బోనగిరి ఎల్లమ్మ మృతిచెందగా ఆమె మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు దస్రూనాయక్, దయాకర్, మురళి, శ్రీనివాస్‌రెడ్డి, భూలోక్ రెడ్డి, వసంతరావు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు ఉన్నారు. కాగా కురవి మండలం అయ్యగారిపల్లిలో ఈనెల 22న నిర్వహించనున్న గంగమ్మతల్లి ఉత్సవానికి రావాలని గ్రామ యువకులు, నాయకులు ఆదివారం ఎంపీ బలరాం నాయక్‌ను కలిసి ఆహ్వానం అందజేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
సెప్టిక్ ట్యాంక్ క్లినర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043, 9866584455.
NTW-318996

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

బయ్యారం, అక్టోబర్ 20: ఇంట్లో గొడవల కారణంగా ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని గంధంపల్లిలో జరిగింది. ఎస్సై తిరుపతి కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన మరికంటి శేఖర్ (41) మూడు రోజులుగా మద్యం తాగి ఇంట్లో గొడవ పడుతున్నాడు. ఆదివారం ఉదయం ఎవ్వరు లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి భార్య రమణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

మహేశ్ (ఫైల్)

గార్ల, అక్టోబర్ 20: అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని సీతంపేటలో ఆదివారం జరిగిది. ఎస్సై జీనత్ కుమార్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన గుమ్మడి మహేశ్ (32) గార్ల ఎంపీడీవో కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. ఆదివారం ఉదయం 8 గంటలకు ఇంట్లో బెడ్‌పై నోటి నుంచి రక్తం కక్కుతూ, శరీరానికి బలమైన గాయాలై అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉన్నాడు. అతడి తమ్ముడు గుమ్మడి రాజు పక్క ఇంటి వారిపై అనుమానం ఉన్నదని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వీరారంలో తాగునీటికి కటకట

మరిపెడ, అక్టోబర్ 20: మండలంలోని వీరారం గ్రామంలో మూడు రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపోయింది. దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఫారెస్టు అధికారులు అవెన్యూ ప్లాంటేషన్ కోసం గ్రామంలో రోడ్లకు ఇరువైపులా గుంతలు తవ్వుతుడడంతో మిషన్ భగీరథ పైపులైన్ డ్యామేజ్ అయింది. ఫలితంగా నీటి సరఫరా నిలిపోయినట్లు స్థానికులు తెలుపుతున్నారు. సంబంధి అధికారులు తక్షణమే స్పందించి గ్రామానికి తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కాంగ్రెస్‌లో భగ్గుమన్న వర్గవిభేదాలు

- నెల్లికుదురులో ఒకరిపై ఒకరు విమర్శలు
- గొడవలపై స్పందించకపోవడంతో ఎమ్మెల్యేను సమావేశంలో ప్రశ్నించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాదవరెడ్డి
- ఇందిరమ్మ కమిటీలు ఏకపక్షంగా వేయడం దారుణం
- ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాదవరెడ్డి, పాల్గొన్న నాయకులు

నెల్లికుదురు, అక్టోబర్ 20: మండలంలోని కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు భగ్గుమన్నాయి. సమావేశాలు ఏర్పాటు చేసి ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు. ఆదివారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో విలేకరుల సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదళ్ల యాదవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 'ఇరువర్గాల మధ్య గొడవలు జరుగుతున్నా ఎమ్మెల్యే స్పందించరా..? మీ గెలుపునకు మేము కృషి చేయలేదా..? మీరు పార్టీకి ఎంత మేర ద్రోహం చేశారో ఆత్మ విమర్శణ చేసుకోవాలని' అన్నారు. కష్టకాలంలో పార్టీని కాపాడుకుంటూ వస్తున్న తమను కించపర్చేలా మాజీ బాక్ల్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయినీ సత్యపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షుడు బాలాజీనాయక్, మాజీ వైస్ఎంపీపీ జెల్ల వెంకటేశ్ మాట్లాడడం విడ్డూరంగా, హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీలో 30 సంవత్సరాల ఇండస్ట్రీ అని ప్రగల్భాలు పలుకుతున్న సత్యపాల్‌రెడ్డి పార్టీకి వ్యతిరేకంగా పనిచేశాడదో లేదో ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. ఎమ్మెల్యేనీ ఒక్కడికే కాదని గుర్తుపెట్టుకోవాలని, నాయకుల పరిస్థితిని అర్థం చేసుకుని సమానంగా చూడాలన్నారు. మరోసారి విమర్శలు చేస్తే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అనంతరం లంబాడ హక్కుల పోరాట సమితి(ఎల్‌హెచ్‌పీఎస్) నాయకులు మాట్లాడుతూ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ కోసం పని చేసే కార్యకర్తలను పక్కనబెట్టి ఇందిర్మ కమిటీలను ఏకపక్షంగా వేయడం దారుణమని, వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎల్‌హెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడు వీరన్న, సుందర్, కిషన్, లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో 1/70 యాక్ట్ ఎత్తివేయాలి

సీఐకి ఫిర్యాదు చేస్తున్న గ్రామపెద్దలు

గూడూరు, అక్టోబర్ 20: మండలంలోని కొన్ని గ్రామాల్లో 1/70 యాక్ట్ ఎత్తివేయాలని నాన్ ట్రైబల్స్ కన్వీనర్ కత్తి స్వామి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం నాన్‌ట్రైబల్స్ ఆధ్వర్యంలో స్థానిక మహేశ్వర గార్డెన్‌లో గ్రామపెద్దలు ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో వంద మందికి పైగ గ్రామపెద్దలు, ముఖ్య నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న వారు పాల్గొని కార్యచరణపై చర్చించారు. అనంతరం కన్వీనర్ మాట్లాడుతూ.. గూడూరు మండలంలోని పలు గ్రామాలు ఏజెన్సీ గ్రామాలుగా ఉన్నాయని, వీటిలో 1/70 యాక్ట్ పేరు తో ఇద్దరు గిరిజనులు తమను ఇబ్బందులు పెడుతూ, మానసిక క్షోభకు గురిచేస్తున్నారన్నారు. గూడూరును ఏజెన్సీ నుంచి తొలగిం చే వరకు దశలవారీగా పోరాటాలు చేస్తామన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో సీఐ బాబారావు, ఎస్సై గిరిధర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు.

సమావేశంలో పాల్గొన్న గ్రామపెద్దలు

ఇనుగుర్తి: ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఇనుగుర్తి, అక్టోబర్ 20: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 1981-1982లో పదో తరగతి చదువుకున్న పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. గురువులను శాలువాలతో సన్మానించారు. కారక్రమంలో వద్దిరాజు మోహన్, దార్ల రామ్మూర్తి, గంజి తిరుపతిరెడ్డి, రామగిరి వెంకటేశ్వర్లు, బత్తిని రాములు, గంజి సరళ, అహల్య, మంజుల పాల్గొన్నారు.

కేసముద్రంలో..

కేసముద్రం: మండలంలోని గీతాంజలి హైస్కూల్‌లో 1998-99 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలోని బీసీఆర్ కన్వెన్షన్ హాల్‌లో కలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని, గురువులను సన్మానించారు. ఉపాధ్యాయులు జగన్‌మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నరసింహస్వామి, శేఖర్, అరుణ, వెంకన్న, విద్యార్థులు నవీన్, సృజన, సుమలత, జ్యోతి, భార్గవి, రామ్మోహన్ రెడ్డి, మనోహర్, గోపీనాథ్, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇనుగుర్తికి స్వర్గరథం అందజేతకు ఎంపీ హామీ

ఇనుగుర్తి, అక్టోబర్ 20: ఇనుగుర్తి గ్రామానికి వైకుంఠధామాలు దూరంగా ఉన్నాయని, స్వర్గరథం అవసరం ఉన్నదని, దాతలు ముందుకు రావాలని యువకుడు కూటికంటి మధు గ్రామ వాట్సాప్ గ్రూపుల్లో శనివారం పోస్ట్ చేశాడు. స్పందించిన బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తాను పుట్టిన ఊరిపై ఉన్న మమకారంతో ఆయన తండ్రి వద్దిరాజు నారాయణ జ్ఞాపకార్థం జనవరి నాటికి స్వర్గరథాన్ని గ్రామస్తులకు అందుబాటులోకి తీసుకొస్తానని హామీ ఇచ్చారు. ఇదే గ్రామానికి చెందిన వద్దిరాజు రవిచంద్ర శిష్యుడు ఎస్ఎం హుస్సేన్ సైతం తన తండ్రి అబ్బాస్ అలీ జ్ఞాపకార్థం ఒక స్వర్గరథాన్ని జనవరి లోగా అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర, హుస్సేన్‌ను ఆదివారం వద్దిరాజు నారాయణ మెమోరియల్ పార్కులో గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. వద్దిరాజు పెద్దవెంకన్న, పింగిలి శ్రీనివాస్, చిన్నాల కట్టయ్య, బేతమల్ల చంద్రయ్య, బొబ్బిలి మహేందర్‌రెడ్డి, కూటికంటి మధు, గండు నాగన్న, రామన్ననాయక్, బాబురావు, కొట్టం మహేందర్‌రెడ్డి, బూర రజినీకాంత్ పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ఐ గేమ్స్‌లో విద్యార్థుల ప్రతిభ

ప్రథమస్థానంలో నిలిచిన విద్యార్థులు

తొర్రూరు, అక్టోబర్ 20: తెలంగాణ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్‌లో తొర్రూరులోని ఆర్యభట్ట హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చి ప్రథమ బహుమతి పొందారు. ఆదివారం విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మధుకర్‌రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా మధుకర్ రెడ్డి మాట్లాడుతూ.. క్రీడలతో మానసిక ఉల్లాసం, స్నేహభావం పెరుగుతుందన్నారు. విద్యార్థులకు క్రీడల సర్టిఫికెట్ రిజర్వేషన్ వర్తిస్తుందని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే భవిష్యత్ ఉంటుందన్నారు. పాఠశాల పీఈటీ, విద్యార్థులు ఉన్నారు.

నేడు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు ధర్నా

కురవి, అక్టోబర్ 20: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత ఆదేశాల మేరకు, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ సారథ్యంలో సోమవారం మండల కేంద్రంలో రైతు ధర్నా చేపట్టనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు తోటలాలయ్య ఆదివారం తెలిపారు. ఉదయం 10గంటలకు చేపట్టే ధర్నాలో రైతులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

నేడు పోలీస్ ఫ్లాగ్ డే..

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 20: పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నేడు జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహించనున్నట్లు ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథిగా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ హాజరవుతారని, ఉదయం 7:30 గంటలకు జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బందిహాజరు కావాలని కోరారు.

దివ్యాంగుడికి వీల్‌చైర్ అందజేత

కురవి, అక్టోబర్ 20: మండలంలోని రాజోలు గ్రామానికి చెందిన నల్ల వీరభద్రం- వెంకటమ్మ దంపతుల కుమారుడు నరేశ్ పుట్టుకతోనే దివ్యాంగుడు. కురవికి చెందిన యూట్యూబర్ గంగరబోయిన రఘు దాత